WANTED REPORTERS
K24 NEWS

తెలంగాణ & ఆంధ్రప్రదేశ్ లో ప్రింట్ & ఎలక్ట్రానిక్ మీడియాలో పనిచేయుటకు జిల్లాల వారిగా రిపోర్టర్లు కావలెను
సంప్రదించండి: 9014529373

T/TG/2025/1001/6866/1155
తెలుగు కెన్యూస్
తెలంగాణ | డిజిటల్ తెలుగు దినపత్రిక | ఆంధ్రప్రదేశ్

సంపుటి:00 సంచిక:00 శనివారం 07 జూన్ 2026 పేజీలు:04 వెల:02

కూర్చున్న చోటే ఆర్టీసీ సేవలు

ప్రయాణికులకు మెరుగైన, ఆధునిక సేవలను అందించేందుకు తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (టీజీఎస్ఆర్టీసీ) మరో అడుగు ముందుకు వేసింది. “ప్రగతి రథం -- ప్రజా సేవా పథం” నినాదంతో ముందుకు సాగుతున్న ఆర్టీసీ.. తాజాగా ఒకే ఒక్క క్యూఆర్ కోడ్ (ూ= జశీఎవ) ద్వారా అన్ని సేవలు పొందేలా కొత్త విధానాన్ని అందుబాటులోకి తెచింది.తెలంగాణ వార్తలు

సాధారణంగా క్యూఆర్ కోడ్ విధానం పాతదే అయినప్పటికీ, ఆర్టీసీ ఇందులో వినూత్న మార్పులు చేసి ప్రయాణికులకు అందుబాటులోకి తీసుకువచ్చింది. ఈ ప్రత్యేక క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేస్తే చాలు, ఆర్టీసీకి సంబంధించిన వివిధ యాప్‌లు, సోషల్ మీడియా వేదికల లింక్స్ ప్రత్యక్షమవుతాయి.

కోడ్ ద్వారా ప్రధానంగా లభించే సేవలు

గమ్యం యాప్ (+ుఎఙుఎ ూజూజూ): బస్సు లైవ్ లొకేషన్ మరియు రాకపోకల సమయాన్ని తెలుసుకోవచ్చు.

ఆన్‌లైన్ బుకింగ్ యాప్: ప్రయాణానికి అవసరమైన టికెట్లను సులభంగా రిజర్వ్ చేసుకోవచ్చు.

సోషల్ మీడియా ఛానల్స్: ఆర్టీసీ అధికారిక ఎక్స్ (శ), ఇన్‌స్టాగ్రామ్, ఫేస్‌బుక్, యూట్యూబ్ మరియు వాట్సప్ ఛానెల్స్‌ను సందర్శించవచ్చు.

ు+ూ=ుజ ూ= జశీఎవ:ప్రయాణికులకు కలిగే ప్రధాన ప్రయోజనాలు



ఎక్కడి నుంచైనా సమాచారం: ప్రయాణికులు తాము కూర్చున్న చోటు నుంచే బస్సుల వివరాలు, సమయాలు తెలుసుకోవచ్చు. దూర ప్రాంతాల నుంచి వస్తున్న బంధువులు ప్రస్తుతం ఎక్కడ ఉన్నారో, ఎంత సమయంలో గమ్యస్థానానికి చేరుకుంటారో సులభంగా ట్రాక్ చేయవచ్చు.

ఫిర్యాదులు మరియు సలహాలు: ఆర్టీసీ సేవలకు సంబంధించి ఏవైనా సలహాలు, సూచనలు ఇవ్వాలన్నా లేదా సమస్యలపై ఫిర్యాదు చేయాలన్నా ఈ ప్లాట్‌ఫారమ్‌ల ద్వారా నేరుగా అధికారుల దృష్టికి తీసుకెళ్లవచ్చు.

సులభమైన వినియోగం: దీనికోసం కేవలం మెయిల్ ఐడీ, పాస్‌వర్డ్ క్రియేట్ చేసుకుంటే సరిపోతుంది. ఆర్టీసీకి సంబంధించిన ప్రతి సమాచారం, మార్పులు, హెచ్చరికలు ఎప్పటికప్పుడు తెలుసుకోవడానికి ఇది ఎంతగానో ఉపయోగపడుతుంది.

కొత్త దోపిడీ
- 29 నెలలు బిల్లు కట్టాల్సిందే!



అప్పుడెప్పుడో కొన్ని సంవత్సరాల క్రితం వినియోగించిన విద్యుత్తుకు ఇప్పుడు డిస్కంలు అదనపు ఛార్జీలు వసూలు చేస్తుండటంతో వినియోగదారులపై ఆర్థిక భారం పడుతోంది. నవంబర్ నెల కరెంట్ బిల్లుల నుంచి ఈ ట్రూ అప్ వసూళ్లు ప్రారంభమయ్యాయి.

పెరుగుతున్న విద్యుత్తు భారం

ప్రస్తుతం వానలు సరిగ్గా లేకపోవడంతో విద్యుత్ వినియోగం విపరీతంగా పెరిగి ఇప్పటికే బిల్లులు అధికంగా వస్తున్నాయి. దీనికి తోడు ఇప్పుడు ట్రూ అప్ ఛార్జీలు కూడా కలవడంతో సామాన్య ప్రజలకు బిల్లులు మరింత భారంగా మారాయి. 2022-23 మరియు 2023-24 ఆర్థిక సంవత్సరాల్లో వ్యవసాయేతర విద్యుత్ కొనుగోళ్ల కోసం చేసిన అదనపు వ్యయాన్ని రాబట్టేందుకు ఈ ఛార్జీలను విధిస్తున్నారు. టీజీఎస్పీడీసీఎల్ పరిధిలో రూ.4,222.93 కోట్ల వసూలుకు విద్యుత్తు నియంత్రణ మండలి ఆమోదం తెలపగా, ఇందులో హైదరాబాద్ (క్యూర్) పరిధి వాటానే ఏకంగా 60 శాతంగా ఉంది. దీని ప్రకారం కేవలం హైదరాబాద్ వాసులపైనే రూ.2,533 కోట్ల వరకు భారం పడుతోంది.

29 నెలల పాటు వసూళ్లు -- పెరుగుతున్న ఛార్జీలు

ఈ ట్రూ అప్ ఛార్జీలను వినియోగదారులు దాదాపు రెండున్నరేళ్ల (29 నెలలు) పాటు చెల్లించాల్సి ఉంటుంది. సగటున ప్రతి నెలా రూ.87 కోట్లకు పైగా వసూలు చేయనున్నారు.

ఈ నెలలో ప్రతి యూనిట్‌కు 30 పైసల చొప్పున ఛార్జీలను వేశారు.

వచ్చే డిసెంబర్ నెల నుంచి యూనిట్‌కు 50 పైసల చొప్పున వసూలు చేయనున్నారు. దీనివల్ల రాబోయే రోజుల్లో వినియోగదారులపై భారం మరింత పెరుగుతుంది.

ుతీబవ ఖజూ జష్ణుతీస్త్రవం:గేటెడ్ కమ్యూనిటీలకు లక్షల్లో బిల్లులు

ఈ ట్రూ అప్ వడ్డన సాధారణ ఇళ్లకే కాకుండా గేటెడ్ కమ్యూనిటీలకు భారీగా వస్తోంది. ఐటీ కారిడార్‌లోని గచ్చిబౌలిలో ఉన్న 'మైహోం విహంగ' వంటి పెద్ద సొసైటీలకు ఈ నెల ఒక్కరోజే ట్రూ అప్ రూపంలో రూ.2.39 లక్షల బిల్లు వచ్చింది. ఇలా లక్షల్లో బిల్లులు వస్తుండటంతో నివాసితులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

ఈ నెల 19న మహిళలకు
ఇందిరమ్మ చీరలు పంపిణీ

తెలంగాణలోని రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర ప్రజలకు మరో భారీ సంక్షేమ పథకాన్ని అందించేందుకు సిద్ధమైంది. మాజీ ప్రధాని ఇందిరా గాంధీ జయంతిని పురస్కరించుకుని నవంబర్ 19వ తేదీన 'ఇందిరమ్మ బీమా' పథకాన్ని తెలంగాణ ప్రభుత్వం వైభవంగా ప్రారంభించనుంది. సిద్దిపేటలో నిర్వహించనున్న భారీ బహిరంగ సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ పథకానికి శ్రీకారం చుట్టనున్నారు.

ఉచిత బీమా ప్రత్యేకతలు ఇవే

ఈ పథకం ద్వారా కుటుంబ పెద్ద ఏ కారణంతో మరణించినా వారి కుటుంబానికి రూ.5 లక్షల బీమా పరిహారం అందించనున్నారు. రేషన్ కార్డు ఉన్న లబ్ధిదారులు ఇందుకోసం ఎలాంటి ప్రీమియం చెల్లించాల్సిన అవసరం లేదు. బీమా ప్రీమియం మొత్తాన్ని ప్రభుత్వమే ఇన్సూరెన్స్ కంపెనీలకు చెల్లిస్తుంది. ఇప్పటికే ఇందుకు సంబంధించి పలు ప్రముఖ బీమా సంస్థలతో ఒప్పందాలు కుదుర్చుకుంది. తెల్ల రేషన్ కార్డు కలిగిన ప్రతి కుటుంబానికి ఈ పథకం వర్తించనుండగా..



రాష్ట్రవ్యాప్తంగా సుమారు 1.15 కోట్ల కుటుంబాలకు ప్రయోజనం చేకూరనుంది.

నవంబర్ 20 నుంచి ఇంటింటికీ ఇందిరమ్మ కమిటీలు పథకం ప్రారంభమైన మరుసటి రోజు అంటే నవంబర్ 20 నుండి 30 వరకు ప్రతి గ్రామంలో 'ఇందిరమ్మ కమిటీలు' ఇంటింటికీ వెళ్లి అర్హులైన వారి వద్ద నుండి దరఖాస్తులను సేకరించనున్నాయి. ఈ దరఖాస్తులను మండల తహశీల్దార్లు, గ్రామ పంచాయతీ కార్యదర్శులు క్షుణ్ణంగా పరిశీలించి నమోదు చేస్తారు.

బీమా పథకంతో పాటు అదే రోజు (నవంబర్ 19న) మహిళలకు 'ఇందిరమ్మ చీరల' పంపిణీ కార్యక్రమాన్ని కూడా ప్రభుత్వం చేపట్టనుంది. రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాలకు ఇప్పటికే చీరల నిల్వలను చేరవేశారు. అధికారుల ఏర్పాట్లు పూర్తవడంతో నవంబర్ 19 నుంచి అర్హులైన మహిళలకు ఉచితంగా ఇందిరమ్మ చీరలను అందజేయనున్నారు.

రూ. 4000 లకే
ఆర్టీసీ మెట్రో పాస్ -- పొన్నం

:ప్రయాణికులకు రాష్ట్ర ప్రభుత్వం గుడ్ న్యూస్ తెలిపింది. ఆర్టీసీ (ు+ూ=ుజ) మరియు మెట్రో ఉమ్మడి పాస్‌లపై (జశీఎఎశీఅ ుూంం) ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ప్రజలపై ప్రయాణ ఖర్చుల భారాన్ని తగ్గించడమే లక్ష్యంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడించారు.వార్తల ఆర్మ్రెవ్

మార్చి నాటికి సికింద్రాబాద్ కొత్త స్టేషన్

ధర తగ్గింపు వివరాలు

గతంలో రూ.8,500గా ఉన్న నెలవారీ ఉమ్మడి పాస్ ధరను ప్రభుత్వం ఏకంగా రూ.4,000లకు తగ్గించింది. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు ఆర్టీసీ మరియు మెట్రో అధికారులు ఈ ధరల తగ్గింపుపై నిర్ణయం తీసుకున్నారు.



ఈ నెల 19న ఇందిరమ్మ
బీమా ప్రారంభం



:తెలంగాణ ప్రభుత్వం ప్రజలకు మరో సంక్షేమ పథకాన్ని అందించేందుకు సిద్ధమైంది. రాష్ట్రంలోని ప్రతి కుటుంబానికి ఆర్థిక భరోసా కల్పించే లక్ష్యంతో 'ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా' పథకాన్ని తీసుకురానున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది. ఈ పథకానికి సంబంధించి కేబినెట్ భేటీ అనంతరం రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పలు కీలక వివరాలను వెల్లడించారు.

నవంబర్ 19న ప్రారంభం -- సిద్దిపేట వేదికగా శ్రీకారం

దివంగత ప్రధాని ఇందిరాగాంధీ జయంతిని పురస్కరించుకుని నవంబర్ 19న ఈ పథకాన్ని అధికారికంగా ప్రారంభించనున్నారు. సిద్దిపేట వేదికగా నిర్వహించనున్న భారీ బహిరంగ సభ ద్వారా ఈ పథకానికి శ్రీకారం చుట్టనున్నారు. అదే రోజు నుంచి అర్హులైన వారి నుంచి దరఖాస్తులు స్వీకరించే ప్రక్రియ కూడా ప్రారంభం కానుంది.

ప్రతి కుటుంబానికి రూ.5 లక్షల జీవిత బీమాఈ పథకం ద్వారా రాష్ట్రంలోని ప్రతి కుటుంబానికి రూ. 5 లక్షల జీవిత బీమా వర్తింపజేయనున్నారు. నవంబర్ 20 నుంచి 30 వరకు రాష్ట్రవ్యాప్తంగా ప్రతి గ్రామంలో ఇందిరమ్మ కమిటీలు ఇంటింటికీ తిరిగి దరఖాస్తులను సేకరిస్తాయి. ఈ దరఖాస్తులను తహశీల్దార్లు, గ్రామ పంచాయతీ కార్యదర్శులు స్వీకరిస్తారని ప్రభుత్వం స్పష్టం చేసింది. అంతేకాకుండా, అదే రోజు సిద్దిపేట వేదికగా ఇందిరమ్మ చీరల రెండో విడత పంపిణీని కూడా ప్రారంభించనున్నారు.:కేబినెట్ తీసుకున్న ఇతర కీలక నిర్ణయాలు దీపావళి వేడుకలు: రాష్ట్రవ్యాప్తంగా దీపావళి పండుగ రోజున "మా ఇందిరమ్మ ఇంట్లో దీపావళి" కార్యక్రమాన్ని నిర్వహించాలని కేబినెట్ నిర్ణయించింది. సీఎం నుంచి సర్పంచ్‌ల వరకు తమ పరిధిలోని ఒక ఇందిరమ్మ ఇంట్లో ఈ వేడుకల్లో పాల్గొననున్నారు.

'పీఎం కిసాన్' లో
7.81 లక్షల మంది ఔట్!

వ్యవసాయాన్ని ప్రోత్సహించేందుకు కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న 'ప్రధాన మంత్రి కిసాన్ సమ్మాన్ నిధి' (పీఎం కిసాన్) పథకానికి అర్హులైన రైతుల సంఖ్య తెలంగాణలో క్రమంగా తగ్గుముఖం పడుతోంది. తాజాగా వెలువడిన గణాంకాల ప్రకారం ఒక్క నాలుగు నెలల వ్యవధిలోనే రాష్ట్రంలో 17 వేలకు పైగా లబ్ధిదారులు తగ్గిపోయారు.

ఢిల్లీ వాతావరణంపై సుప్రీంకోర్టు సరదా వ్యాఖ్యలు...

గణనీయంగా తగ్గుతున్న లబ్ధిదారుల సంఖ్య

కేంద్ర వ్యవసాయ, రైతు సంక్షేమ మంత్రిత్వ శాఖ గత జూలైలో (23వ త్రైమాసికం) విడుదల చేసిన నివేదిక ప్రకారం, రాష్ట్రంలో మొత్తం 30.12 లక్షల మంది ఈ పథకం ద్వారా లబ్ధి పొందారు. అయితే, తాజాగా విడుదలైన 24వ త్రైమాసిక నివేదిక నాటికి కేవలం 29.95 లక్షల మందికి మాత్రమే ఈ సాయం అందింది. ఈ పథకం ప్రారంభమైన నాటి నుంచి గడిచిన ఏడేళ్ల కాలంలో లబ్ధిదారుల సంఖ్య ఏకంగా 7.81 లక్షల వరకు తగ్గడం గమనార్హం. రైతుల మరణాలు, కొత్తవారిని జాబితాలో చేర్చకపోవడం, మరియు ఇప్పటికే లబ్ధి పొందుతున్న వారు పలు కారణాల వల్ల అనర్హులుగా



మారుతుండటమే ఈ తగ్గుదలకు ప్రధాన కారణమని స్పష్టమవుతోంది.పీఎం కిసాన్ నిబంధనలు -- కుటుంబానికి ఒకరే అర్హతఈ పథకం 2019 మార్చిలో ప్రారంభమైంది. ఒక రైతు కుటుంబంలో ఎంతమందికి భూమి ఉన్నప్పటికీ, కేవలం ఆ కుటుంబంలోని ఒక్కరి పేరిటే సంవత్సరానికి మూడు విడతల్లో రూ.2,000 చొప్పున రూ.6,000 అందజేస్తారు. 2019 జనవరి 31 నాటికి పట్టాదారు పాసు పుస్తకాలు ఉన్నవారినే అర్హులుగా గుర్తించి నిధులను విడుదల చేశారు. అయితే అప్పటి నుంచి ఇప్పటివరకు కేంద్ర ప్రభుత్వం ఈ కటాఫ్ తేదీని సడలించలేదు.

కొత్త వారికీ దక్కని అవకాశం

వారసుల విషయంలో నిబంధనలు: లబ్ధి పొందుతున్న రైతు మరణిస్తే, ఆ భూమిని నలుగురు లేదా ఐదుగురు వారసులు పంచుకున్నప్పటికీ, వారిలో కేవలం ఒక్కరికి మాత్రమే ఈ సాయం వర్తింపజేస్తున్నారు. మిగిలిన వారసులకు ఈ పథకం దక్కడం లేదు.

కుటుంబాల విభజన: కుటుంబాలు వేరుపడిన సందర్భాల్లో విడిపోయిన వారికి ఈ పథకంలో అవకాశం కల్పించడం లేదు. రెవెన్యూ రికార్డుల్లో భూ యజమానుల పేర్లు మారినప్పటికీ వారిని కొత్తగా పరిగణలోకి తీసుకోవడం లేదు.

ఈ అర్హతలుంటే పథకానికి అనర్హులు

గడిచిన కొద్ది సంవత్సరాల్లో చాలా మంది రైతులు మరణించడం ఒక ఎత్తైతే, మరోవైపు ఆదాయపు పన్ను (×అఽశీఎవ ుూఽ) చెల్లింపుదారులు, ప్రభుత్వ ఉద్యోగులు, వివిధ వృత్తి నిపుణులు, పింఛనుదారులు, మేయర్లు, జిల్లా పరిషత్ ఛైర్‌పర్సన్‌లు, అంతకంటే పైస్థాయి పదవుల్లో ఉన్నవారిని లబ్ధిదారుల జాబితా నుంచి తొలగిస్తున్నారు.

ఐ.ఎఫ్.ఎం.ఐ.ఎస్., డిజిటల్ గవర్నెన్స్‌పై

అవగాహన కలిగి ఉండాలి

కలెక్టరేట్ పరిపాలన అధికారి శ్రీనివాసరావు దేశ్‌పాండే



మంచిర్యాల జిల్లా నవంబర్ 6, 2026: తెలుగు కే న్యూస్ ప్రతినిధి గంగాధరి రాజయ్య.ఐ.ఎఫ్.ఎం.ఐ.ఎస్. పోర్టల్, డిజిటల్ గవర్నెన్స్‌పై పూర్తి అవగాహన కలిగి ఉండాలని కలెక్టరేట్ పరిపాలన అధికారి శ్రీనివాసరావు దేశ్‌పాండే తెలిపారు. శుక్రవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో హెచ్ ఓ ఓ లు, డి డి ఓ లు, మండల స్థాయి అధికారులకు ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టరేట్ పరిపాలన అధికారి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం డిజిటల్ గవర్నెన్స్‌కు ప్రాధాన్యతనిస్తూ ఐ.ఎఫ్.ఎం.ఐ.ఎస్. విధానాన్ని పూర్తిస్థాయిలో అమలు చేస్తుందని తెలిపారు. ఆగస్టు 15వ తేదీ నుంచి ఐ.ఎఫ్.ఎం.ఐ.ఎస్. పోర్టల్ ద్వారా అన్ని బిల్లుల సమర్పణ డిజిటల్ విధానంలో కొనసాగుతుందని, 2027 జనవరి 1వ తేదీ నుంచి మాన్యువల్ విధానానికి పూర్తిగా స్వస్తి పలికి, ప్రభుత్వ కార్యకలాపాలను డిజిటల్ విధానంలోనే నిర్వహించవలసి ఉంటుందని తెలిపారు. డిసెంబర్ 31వ తేదీలోగా ఉద్యోగుల సర్వీస్ రిజిస్టర్లలో చేయవలసిన అన్ని వివరాల నమోదు, అప్‌డేషన్లను పూర్తి చేయాలని సూచించారు. జనవరి 1వ తేదీ నుంచి ఎంప్లాయీ సర్వీస్ రిజిస్టర్ పూర్తిస్థాయిలో అమలులోకి వస్తుందని తెలిపారు. శిక్షణలో భాగంగా ఈ.ఎస్.ఆర్. లో ఉద్యోగుల వివరాల నమోదు, నియామకాలు, పోస్టింగులు, సెలవుల దరఖాస్తు, సెలవుల రద్దు తదితర అంశాలను తెలుసుకోవాలని, వివరాల నమోదు, ఆమోదం సమయంలో అధికారులు అత్యంత జాగ్రత్తగా వ్యవహరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

చమర్తి సుబ్బరాజు కు నివాళులు అర్పించిన కుప్పాల వెంకటసుబ్బయ్య



సిద్ధవటం, తెలుగు కే న్యూస్ నవంబర్ 6 రాజంపేట నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు తండ్రి రాజు విద్యా సంస్థల అధినేత చమర్తి సుబ్బరాజు మృతి చెందడం చాలా బాధాకరమని ఏపీ పంచాయతీ రాజ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ కుప్పాల వెంకటసుబ్బయ్య తెలిపారు ఆయన పార్థివ దేహానికి పూలమాలవేసి శ్రద్ధాంజలి ఘటించామన్నారు ఈ సందర్భంగా ఆయన శుక్రవారం మాట్లాడుతూ మాట్లాడుతూ పేద బలహీన వర్గాలకు అండగా రాజు విద్యాసంస్థలు ఏర్పాటుచేసి నిరుపేద కుటుంబాలకు చెందిన విద్యార్థులకు అండగా నిలబడి ప్రతి ఒక్కరూ చదువుకునే విధంగా ఆయన చేసిన సేవలు ప్రతి హృదయంలో చిరస్థాయిగా నిలిచిపోతాయని తెలిపారు ఆయన పార్థివ దేహాన్ని కడసారిగా చూడడానికి వేలాదిమంది తరలి వచ్చారని వారి కుటుంబ సభ్యులకు భగవంతుడు మనోధైర్యం కల్పించాలని తెలిపారు ఈ కార్యక్రమంలో సిద్ధవటం మాజీ సర్పంచ్ భవనాసి ఓబులయ్య మార్కెట్ కమిటీ డైరెక్టర్ గంగానందరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

తక్కువ నీటితో సాగు చేసే పంటలపై రైతులకు అవగాహన



జైపూర్ నవంబర్.6 తెలుగు కే న్యూస్ ప్రతినిధి గంగధరి రాజయ్య.జైపూర్: రైతులకు వ్యవసాయ అనుబంధ రంగాలపై అవగాహన కల్పించేందుకు శుక్రవారం జైపూర్ రైతు వేదికలో ఉద్యానవన శాఖ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ అడవుల పెంపకం, తక్కువ నీటితో సాగు చేయగల పంటలు, వాటి ద్వారా కలిగే ప్రయోజనాల గురించి రైతులకు వివరించారు. నీటి వనరులను సమర్థంగా వినియోగించుకుంటూ ప్రత్యామ్నాయ పంటల సాగుపై దృష్టి సారించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యానవన శాఖ అధికారి కె.అనిత, వ్యవసాయ అధికారి ప్రసాద్, హెచ్ఓ కల్యాణి, ఏఈఓ సంధ్యారాణి, ఆయిల్‌పామ్ ఉద్యోగి పవన్, జైపూర్ అటవీ శాఖ సెక్షన్ ఆఫీసర్, పలువురు రైతులు పాల్గొన్నారు.

ప్రమాదకర ప్రాణాంతక గుంతలు. పట్టించుకోని అధికారులు నాయకులు



కొలుగూరి విజయ్ కుమార్ ఖ, న్యూస్ టౌన్ రిపోర్టర్. మందమర్రి. నవంబర్ 5. మందమర్రి స్టేషన్ రోడ్డు అత్యంత రద్దీగా ఉండే ప్రాంతం పలు గ్రామాల నుండి ప్రజలు నిత్యం రాకపోకలు సాగిస్తారు. అటువంటి మెయిన్ రోడ్డు కోతకు గురై లోపల వీధిలోకి వెళ్ళు కార్నర్లపై ప్రమాదకరంగా మారింది గతంలో అనేకమంది గాయపడ్డ సందర్భాలు ఉన్నాయి. నాయకులు అధికారులు ఈ ప్రాంతం నుండి వెళతారు ఒక్కరు దీని గురించి పట్టించుకున్న సందర్భం లేదని ప్రజలు చర్చించుకుంటున్నారు ప్రక్కనే ఉన్న కాలువ లోతు సుమారు 5 అడుగులు ఉంటుంది. దీనిలో పూడిక పేరుకుపోయి పిచ్చి మొక్కలు మొలిచి మురుగు నీరు సక్రమంగా ప్రవహించడం లేదు ఇది సింగరేణి శానిటేషన్ పరిధిలో వస్తుంది ఇంత ప్రధాన రహదారి ప్రక్కన ఉన్న ఒక్కరికి కనిపించడం లేదా? నాయకులు మంత్రులతో ఫోటోలో ఫోజులకే పరిమితమా? ప్రజా సమస్యల మీద శ్రద్ధ చూపించర? రెండవ జూన్ ప్రాంతం కిందికి వస్తుంది వార్డు నెంబర్ 13 వీరబ్రహ్మేంద్రస్వామి గుడి దగ్గర ఆపోజిట్ స్టేషన్ రోడ్డు నుండి వీధులలోకి వచ్చే కార్నర్ మోరీలు కడితే సమీపాన ఉన్న ఇండ్లలో వ్యక్తులు వాటిని ధ్వంసం చేయడంతో ద్విచక్ర వాహనాలు ప్రమాదానికి లోనై తీవ్రంగా స్థితిలోకి చాలామంది వెళ్లారు ఇకనైనా స్థానిక నాయకులు ప్రజా సమస్యలపై దృష్టి సారించి మంత్రికి మంచి పేరు తేవాలని ప్రజలందరూ సింగరేణి అధికారులను మున్సిపాలిటీ అధికారులను కోరుతున్నారు ప్రాణాలు పోతేనే పట్టించు కుంటారా? అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు

“”మాజీ సర్పంచ్ మాదాసు మల్లేశం ను పరామర్శించిన, మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి””



జనగామ నియోజకవర్గం, తెలుగు.కే.న్యూస్, (6నవంబర్) చేర్యాల:– మండలంలోని “”దానంపల్లి””గ్రామ మాజీ సర్పంచ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, మాదాసు మల్లేశం””ను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే, జనగామ నియోజకవర్గం ఇంచార్జి ,కొమ్మూరి చేర్యాల మండలం దానంపల్లి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ మాధాసు మల్లేశం “”తండ్రి మాదాసు యాదయ్య”” ఆకస్మాత్తుగా మరణించిన విషయాన్ని తెల్సుకున్న, మాజీ ఎమ్మెల్యే,జనగామ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి, కొమ్మూరి ప్రతాప్ రెడ్డి శుక్రవారం రోజు ఉదయం వారి నివాసానికి వెళ్లి “”యాదయ్య చిత్ర పటాని””కి పూలు వేసి నివాళులు అర్పించిన అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించడం జరిగింది. ఈ సందర్భంగా కొమ్మూరి ప్రతాప్ రెడ్డి , శోక సముద్రంలో వున్న మల్లేశం కుటుంబానికి తక్షణ సాయం కింద 20,000/- ఇరువై వేలరూపాయలు ఇస్తానని ప్రకటించడంతో పాటు, కాంగ్రెస్ పార్టీకి ఎన్నో ఎండ్లుగా క్రమశిక్షణ అంకిత భావంతో పనిచేస్తున్న మాదాసు మల్లేశంకి త్వరలోనే మంచి గుర్తింపును కూడా ఇస్తామని ,భరోసాను ఇచ్చారు.ఈ కార్యక్రమంలో చేర్యాల మండల పార్టీ అధ్యక్షులు మంజే మల్లేశం గారు యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాకేష్ బందిగ గారు చేర్యాల పట్టణ అధ్యక్షులు దాసరి శ్రీకాంత్ చేర్యాల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు భూమని బాలరాజ్ చేర్యాల మండల్ యూత్ కాంగ్రెస్ ఉప అధ్యక్షులు ఆరుట్ల వినీత్ బాబు దానంపల్లి గ్రామ పార్టీ అధ్యక్షులు బైతి శ్రీనివాస్ మరియు ఉప సర్పంచ్ వార్డ్ సభ్యులు పార్టీ కార్యకర్తలు నాయకులు పాల్గొనడం జరిగింది.

రీ సర్వే పనులను వేగవంతం చేయాలి

జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు



మంచిర్యాల జిల్లా నవంబర్ 6, 2026: తెలుగు కే న్యూస్ ప్రతినిధి గంగాధరి రాజయ్య.

జిల్లాలో భూ సర్వే పనులను వేగవంతం చేసి నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు అన్నారు. శుక్రవారం జిల్లాలోని కన్నెపల్లి మండలం శిక్కం గ్రామంలో ప్రారంభమైన రీ సర్వేలో భాగంగా గ్రామ సరిహద్దుల నిర్ధారణ కార్యక్రమాన్ని మండల తహసీల్దార్‌తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ రీ సర్వే ప్రక్రియలో భాగంగా చేపట్టవలసిన పనులను పకడ్బందీగా నిర్వహించాలని అధికారులకు సూచించారు.అనంతరం బెల్లంపల్లి మండలం టేకులబస్తీలో జి.ఓ. నెం.76 క్రింద చేపడుతున్న క్షేత్రస్థాయి విచారణ, సర్వే ప్రక్రియను పరిశీలించారు. క్షేత్రస్థాయి సర్వే పనులను వేగవంతం చేయాలని సర్వే సిబ్బందికి పలు సూచనలు చేశారు. బెల్లంపల్లి మండల తహసీల్దార్ కార్యాలయాన్ని సందర్శించి జి.ఓ. నెం.76 అమలు పురోగతి, సాదాబైనామా దరఖాస్తులు, భూభారతి, ఎస్ఐఆర్ ప్రక్రియలపై సమీక్ష నిర్వహించారు. పెండింగ్‌లో ఉన్న పనులను త్వరితగతిన పూర్తి చేయాలని, జి.ఓ. నెం.76 క్రింద దరఖాస్తుల పరిశీలన, క్షేత్రస్థాయి విచారణ ప్రక్రియను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు.
ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ రంగారెడ్డి జిల్లా వికలాంగుల కన్వీనర్‌గా పరనంది నాగులు కి ఘన సన్మానం..



శేరిలింగంపల్లి తెలుగు కె న్యూస్ .. మసీద్ బండలోని శేరిలింగంపల్లి బీజేపీ పార్టీ కార్యాలయంలో రంగారెడ్డి జిల్లా బీజేపీ వికలాంగుల కన్వీనర్‌గా నియమితులైన పరనంది నాగులు ని శేరిలింగంపల్లి బిజెపి నాయకులు రవికుమార్ యాదవ్ చేతుల మీదుగా శాలువా కప్పి ఘనంగా సన్మానించడం జరిగింది.
అదేవిధంగా బీజేపీ నాయకులు జాజిరావు శ్రీధర్ జన్మదిన వేడుకలు నిర్వహించి, శాలువా కప్పి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా రవికుమార్ యాదవ్ మాట్లాడుతూ పార్టీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేయాలని, ప్రతి ఒక్కరూ సమన్వయంతో పనిచేస్తూ పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా కౌన్సిల్ సభ్యులు గుండె గణేష్ ముదిరాజ్, ఆకుల లక్ష్మణ్ ముదిరాజ్, సారా రాము , మరియు పలువురు బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

“”చేర్యాల మండలం లో కరువు నివారణ చర్యలు చేపట్టాలి””

-- సి.పి.ఎం జిల్లా కార్యదర్శి, అముదాల మల్లారెడ్డి “”



జనగామ నియోజకవర్గం, తెలుగు.కే.న్యూస్, (6నవంబర్) చేర్యాల:– “”చేర్యాల మండలాన్ని కరువు మండలం””గా ప్రకటించి చేతులు దులుపుకున్నారని, వెంటనే మండలానికి నిధులు మంజూరు చేసి కరువు సహాయక చర్యలు చేపట్టాలని “”సి.పి.ఎం సిద్ధిపేట జిల్లా కార్యదర్శి అముదాల మల్లారెడ్డి”” డిమాండ్ చేశారు. శుక్రవారం రోజున చేర్యాల పార్టీ కార్యాలయం లో ఎండి.కరీం అధ్యక్షతన జరిగిన మండల కమిటి సమావేషానికి మల్లారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతు,కేంద్ర ప్రభుత్వము రైతులను, దివాలా తీసే విధంగా “”కేంద్రంలో చట్టాలు తీసుకు రావడం”” రైతాంగానికి వ్యతిరేకమని, “”తెచ్చిన నల్ల చట్టాల””ను పునరుద్ధరించాలని ,చేసే ఆలోచనలను ఉపసంహరించుకోవాలని, ఆయన హెచ్చరించారు.
ఇప్పటికే “”ఎలినినో ప్రభావం””తో ప్రపంచవ్యాప్తంగా వాతావరణంలో అనేక మార్పులు వచ్చి ,రైతులు వేసుకునే పంట చేతికి రాకుండా ఎండి పోయి ,తీవ్ర నష్టాల్లో ఉన్నారని, తెలంగాణ రాష్ట్రంలో 365 మండలాలను కరువు మండలాలుగా ప్రకటించారని అందులో సిద్దిపేట జిల్లా చేర్యాల మండలం కూడా కరువు మండలంగా ప్రకటించి చేతులు దులుపుకున్నారని, ప్రజలను ఆదుకోవడం కోసం ఇప్పటి వరకు ఎలాంటి నిధులు మంజూరు చేయలేదని, ఎలాంటి ప్రణాళిక చేయలేదని ఆరోపించారు, చేర్యాల మండలం ను కరువు మండలంగా ప్రకటించిన ప్రభుత్వం వాణిజ్య పంటలకు ఎకరాకు 50 వేల చొప్పున నష్ట పరిహారం ఇవ్వాలని, ఆహార పంటలకు 25వేల చొప్పున ఎకరాకు పరిహారం ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు,భారతదేశంలో రైతాంగం దివాలా తీసే స్థితిలో పాలకులు నెట్టివేయబడుతున్నారని వాటిని కాపాడేటందుకు రైతాంగాన్ని,ప్రజలను ఆదుకోవడం కోసం ప్రభుత్వం వెంటనే ప్రత్యేకమైన చర్యలు చేపట్టాలని, చేపట్టకపోతే సంక్షోభం ఏర్పడి ఆహార ధాన్యాలు కొరత ఏర్పడే ప్రమాదం ఉందని వారు అన్నారు. అతివృష్టి అనావృష్టి వల్ల పంటలు నష్టపోయిన రైతులకు పరిహారం ఇప్పించడానికి “”సిపిఎం పార్టీ”” ఆధ్వర్యంలో... పోరాటాలు, ఉద్యమాలు నిర్వహిస్తామని, ప్రభుత్వాన్ని హెచ్చరించారు.ఈ సమావేశంలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు, శెట్టిపల్లి సత్తిరెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు కొంగరి వెంకట్ మావో, మండల కార్యదర్శి బండకింది అరుణ్
మండల కమిటి సభ్యులు ఎండి. కరీం,సుర్న తిరుపతి, స్వర్గం శ్రీకాంత్, మోకు ఇంద్ర సేనా రెడ్డి, రేపాక కుమార్, పొన్నబోయిన శీద్దులు,గుండ్ర రవీందర్, నర్సింహారెడ్డి, రమేష్, నర్సింలు, ఎల్లయ్య, నంగి మైస్సయ్య, క్రిష్ణ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు

నడిగడ్డ తండా గిరిజన సంక్షేమ సంఘం కమిటీ ఆధ్వర్యంలో మరో ముందడుగు..



శేరిలింగంపల్లి తెలుగు కె న్యూస్ .. మియాపూర్ మాజీ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ చొరవ సహకారం తో శుక్రవారం రోజు నడిగడ్డ తండా గిరిజన సంక్షేమ సంఘం కమిటీ ఆధ్వర్యంలో నడిగడ్డ తండాలోని రోడ్ నంబర్ 8లో ఉన్న మొట్టమొదటి బోరును మరమ్మతులు చేయించి, తిరిగి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడం జరిగింది.దీంతో బోరు ద్వారా నీటి సరఫరా పునరుద్ధరించబడి తండా ప్రజలకు నీటి సౌకర్యం కల్పించబడింది.ప్రజల అవసరాలను గుర్తించి బోరు మరమ్మతులకు సహకరించిన ప్రతి ఒక్కరికీ హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. ప్రజా సమస్యల పరిష్కారమే మా కమిటీ ప్రధాన లక్ష్యం. ఈ కార్యక్రమంలో గిరిజన సంక్షేమ సంఘం నడిగడ్డ తాండ అధ్యక్షులుసభవత్ హన్మ నాయక్, ప్రధాన కార్యదర్శి ఇస్లావత్ దశరథ్ నాయక్, సభ్యులు, అబ్రహం,సోమేశ్ కుమార్,ఈశ్వర్, ఇస్లావత్ లక్ష్మణ్,సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.

ఐదు రెవెన్యూ డివిజన్లలో జెడ్పీటీసీ, ఎంపీటీసీ కౌంటింగ్ కేంద్రాల ఏర్పాటు: జిల్లా కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి డా శ్రీధర్ చెరుకూరి



కడప కలెక్టరేట్ తెలుగు కే న్యూస్ నవంబర్ 6 జిల్లాలో జెడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికలకు సంబం ధించిన కౌంటింగ్ ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డా. శ్రీధర్ చెరుకూరి తెలిపారు. ఇందులో భాగంగా జెడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికలకు సంబంధించి ఐదు రెవెన్యూ డివిజన్లలో కౌంటింగ్ కేంద్రాల ఏర్పాటు పూర్తి చేసిన ట్లు పేర్కొన్నారు. బద్వేల్ రెవెన్యూ డివిజన్ పరిధిలోని బి.కోడూరు, మైదుకూరు, శ్రీ అవదూత కాశీ నాయన, బి. మఠం, గోపవరం, కలసపాడు, పోరుమామిళ్ల మండలాలకు సంబంధించి బద్వేల్‌లోని అంబేద్కర్ గురుకులాన్ని కేంద్రంలో కౌంటింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. లి జమ్మలమడుగు రెవెన్యూ డివిజన్ పరిధిలోని మైలవరం, దువ్వూరు, పెద్దముడియం, ప్రొద్దుటూరు మండలాలకు సంబంధించి జమ్మలమడుగు లోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో కౌంటింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు.
కడప రెవెన్యూ డివిజన్ పరిధి లోని సిద్ధవటం, ఒంటిమిట్ట మండలాలకు సంబంధించి కడపలోని మౌలానా ఆజాద్ ఉర్దూ విశ్వవిద్యాలయం పాల టెక్నిక్ కళాశాలలో కౌంటింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు.పులివెందుల రెవెన్యూ డివిజన్ పరిధిలోని లింగాల, పులివెందుల, వేముల, వేంపల్లె మండలాలకు సంబంధించి పులివెందులలోని రమనప్ప సత్రం, జడ్ .పి హై స్కూల్ లో కౌంటింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు.రాజంపేట రెవెన్యూ డివిజన్ పరిధిలోని నందలూరు, రాజంపేట, టి.సుం డుపల్లి, వీరబల్లి మండలాలకు సంబంధించి రాజంపేటలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కౌంటింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

గోదావరిఖని ఓసీపీ-3లో ఘనత.. ఒకే షిఫ్టులో 203 ట్రిప్పులు పూర్తి చేసిన గుండా సురేష్! వ్యక్తిగత షావెల్ ఉత్పత్తిలో రికార్డు -- సింగరేణి యాజమాన్యం అభినందనలు

పెద్దపల్లి జిల్లా రామగుండం నియోజకవర్గం:తెలుగు కే న్యూస్ ప్రతినిధి కానిపేట:గోదావరిఖని ఓసీపీ-3లో గుండా సురేష్ అరుదైన ఘనత సాధించి సింగరేణి సంస్థకు గర్వకారణంగా నిలిచారు. ఒకే రాత్రి షిఫ్టులో వ్యక్తిగత షావెల్ ఉత్పత్తిలో రికార్డు స్థాయిలో 203 ట్రిప్పులు పూర్తి చేసి, సుమారు 7,300 క్యూబిక్ మీటర్ల మట్టిని తొలగించి తన ప్రతిభను చాటుకున్నారు.
ఈ అసాధారణ పనితీరును గుర్తించిన సింగరేణి యాజమాన్యం అధికారికంగా అభినందిస్తూ ప్రశంసాపత్రాన్ని అందజేసింది. ఈ సందర్భంగా కాలనీ మేనేజర్ ఏ. సంపత్ కుమార్ గుండా సురేష్‌ను అభినందిస్తూ, భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, ఇలాంటి విజయాలు మరెన్నో సాధించాలని హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.
సింగరేణి ఉత్పత్తి లక్ష్యాల సాధనలో కార్మికుల కృషి, అంకితభావం ఎంత కీలకమో ఈ విజయం మరోసారి నిరూపించింది.



గాయత్రి జ్ఞాన మందిర నిర్మాణ కరపత్ర ఆవిష్కరణ కార్యక్రమం విజయవంతం



మంచిర్యాల జిల్లా నవంబర్ 6 తెలుగు కే న్యూస్ ప్రతినిధి గంగాధరి రాజయ్య.
ఈరోజు గాయత్రి జ్ఞాన మందిర నిర్మాణానికి సంబంధించిన కరపత్ర ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా, విజయవంతంగా నిర్వహించబడింది.
ఈ కార్యక్రమం గడ్డం సుధాకర్ గారు, ఆడెపు శీలత-రాజబాబు దంపతులు మరియు గాయత్రి ప్రజ్ఞాపీఠం సభ్యుల ఆధ్వర్యంలో విజయవంతంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా 42, 43, 44, 45వ డివిజన్ల మున్సిపల్ కార్పొరేటర్లు చిందం సత్యవతి-శ్రీనివాస్ గారు, చిలివేరు జ్యోతి-శ్రీనివాస్ గారు, కోమాకుల కిషన్ గారు, దోమల సునీత-లక్ష్మణ్ గారు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో పాల్గొని తమ విలువైన సమయాన్ని కేటాయించిన ప్రజాప్రతినిధులకు, పెద్దలకు, సభ్యులకు మరియు భక్తులందరికీ హృదయపూర్వక ధన్యవాదాలు. మీ అందరి సహకారం, ఆశీస్సులతో గాయత్రి జ్ఞాన మందిర నిర్మాణం విజయవంతంగా ముందుకు సాగాలని ఆకాంక్షిస్తున్నాము.

జి.ఓ. 76 దరఖాస్తుల విచారణ వేగవంతం చేసి, పెండింగ్ దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలి జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు



మంచిర్యాల జిల్లా నవంబర్ 6, 2026: తెలుగు కే న్యూస్ ప్రతినిధి గంగాధరి రాజయ్య.
జి.ఓ. నెం.76 క్రింద వచ్చిన దరఖాస్తుల విచారణ ప్రక్రియను వేగవంతం చేసి, పెండింగ్ దరఖాస్తులను నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు అన్నారు. శుక్రవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని అదనపు కలెక్టర్ ఛాంబర్ లో బెల్లంపల్లి, మందమర్రి, నస్పూర్ మండలాల తహసిల్దార్లు, డి-సెక్షన్ సూపరింటెండెంట్, డి ఎ ఓ మంచిర్యాల, సింగరేణి సంస్థ శ్రీరాంపూర్, మందమర్రి ఏరియాల జనరల్ మేనేజర్లు, ఎస్టేట్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ జి.ఓ. నెం. 76 క్రింద వచ్చిన దరఖాస్తుల విచారణ పురోగతిని సమీక్షించారు. దరఖాస్తుల వారీగా క్షేత్రస్థాయిలో విచారణ చేపట్టి, అవసరమైన వివరాలు, రికార్డులను పరిశీలించి, పెండింగ్‌లో ఉన్న దరఖాస్తుల పరిష్కారానికి వేగవంతమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేస్తూ, తమ పరిధిలోని పెండింగ్ దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

వి బి జి రాంజీ పథకం కింద జిల్లాలోని అన్ని గ్రామ పంచాయతీలలో పనులు ప్రారంభించడం జరిగింది.



బి. చంద్రశేఖర్ కలెక్టర్.తెలుగు కే న్యూస్ తెలంగాణ రాష్ట్ర ప్రతినిధి.
శుక్రవారం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు హైదరాబాద్ నుండి అన్ని జిల్లాల కలెక్టర్లు, సంబంధిత శాఖల అధికారులతో వివిధ అంశాలపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.
నల్గొండ జిల్లాలో పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి లో భాగంగా వివిజి రాంజీ కింద చేపట్టిన పనులపై బి చంద్రశేఖర్ జిల్లా కలెక్టర్ వివరాలను సి ఎస్ కు తెలియజేశారు. ఈ నెలలో వివిజి రాంజీ కింద ప్రతిరోజు 62,637 మంది కూలీలు పనిచేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. పథకం కింద గుర్తించిన పనులన్నింటిని చేపట్టడం జరిగిందని , ఈ సంవత్సరం 7200 కొత్త జాబ్ కార్డులు ఇచ్చామని, గతంలో తొలగించిన 4300 జాబ్ కార్డులను కూడా తిరిగి ఆక్టివేట్ చేయడం జరిగిందని ,ప్రతి 40 మంది కూలీలకు ఒక మేట్ ను, అలాగే ఫీల్డ్ అసిస్టెంట్లను కూడా నియమించామని చెప్పారు. వి బి జి రామ్ జి పై అందరు సర్పంచులు, క్షేత్ర సహాయకులకు శిక్షణ కార్యక్రమాలు నిర్వహించామని, గతంలో గ్రామానికి 17 గా ఉన్న కూలీల సంఖ్య ప్రస్తుతం 64 కు పెరిగిందని, ఇక పై ప్రతివారం 10 మందిని పెంచేలా చర్యలు తీసుకుంటున్నామని, ఎల్ నినో ను దృష్టిలో ఉంచుకుని గ్రామాలలో నీటి నిలువ కట్టడాలు చేపట్టాల్సిన అవసరం ఉందని తెలిపారు. వివిజీ రాంజీ కింద మంజూరైన పనులన్నిటిని గ్రౌండ్ చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు కలెక్టర్ వివరించారు.
ఈ సందర్భంగా చీఫ్ సెక్రటరీ సంజయ్ జాజు పాఠశాలల్లో పనులు, తాగునీరు, ఇందిరమ్మ గృహ నిర్మాణం, భూసేకరణ తదిత అంశాలపై సమీక్ష నిర్వహించారు.
రెవిన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, డిఆర్డిఓ శేఖర్ రెడ్డి, డిఇఓ సుసిందర్ రావు, ఆర్డబ్ల్యూఎస్ అధికారులు, తదితరులు ఈ వీడియో కాన్ఫరెన్స్ కు హాజరయ్యారు.

యాదమరి పోరు: ఫలితం ఎటు విజయం ఎవరిది..నేడే ఎంపీటీసీ ఓట్ల లెక్కింపు.



చిత్తూరు జిల్లా పూతలపట్టు నియోజకవర్గం యాదమరి మండలం నవంబరు 6 తెలుగు కే న్యూస్ . మండలంలో ఉత్కంఠ వాతావరణం!మండల వ్యాప్తంగా ఎంతో ఆసక్తిగా సాగిన మూడు ఎంపీటీసీ స్థానాల ఎన్నికల ఫలితాల ఘడియ రానే వచ్చింది. పూతలపట్టు నియోజకవర్గ పరిధిలోని యాదమరి మండలంలో నవంబర్ ఐదవ తేదీన మాదిరెడ్డిపల్లి, యాదమరి, సిద్ధారెడ్డిపల్లి స్థానాలకు పోలింగ్ ప్రశాంతంగా ముగిసిన విషయం తెలిసిందే. నవంబర్ ఏడవ తేదీన ఓట్ల లెక్కింపు ప్రక్రియ జరగనుండటంతో, గెలుపు గుర్రం ఎవరెక్కుతారోనన్న తీవ్ర ఉత్కంఠ ప్రజల్లోనూ, రాజకీయ వర్గాల్లోనూ నెలకొంది.
గెలుపు కోసం హోరాహోరీ:
ఈ ఎన్నికల బరిలో మొత్తం ఆరుగురు అభ్యర్థులు తమ అదృష్టాన్ని పరీక్షించుకున్నారు. అధికారికంగా తెలుగుదేశం పార్టీ తరఫున ఇద్దరు, జనసేన పార్టీ తరఫున ఒకరు పోటీ పడగా, మరో ముగ్గురు స్వతంత్ర అభ్యర్థులుగా రేసులో నిలిచారు. ప్రచార సమయం నుంచి పోలింగ్ ముగిసే వరకు అభ్యర్థులందరూ ఓటర్లను ఆకట్టుకోవడానికి విశ్వప్రయత్నాలు చేశారు.
ప్రజల్లో ఆసక్తికర చర్చ:
నవంబర్ ఏడవ తేదీన ఓట్ల లెక్కింపు చేపట్టి ఫలితాలను అధికారికంగా వెల్లడించనున్నారు. ఓటర్లు ఎవరి వైపు మొగ్గు చూపారు? ఏ పార్టీ జెండా ఎగురనుంది? స్వతంత్ర అభ్యర్థులు ఏ మేరకు ప్రభావం చూపబోతున్నారు? అనే విషయాలపై మండలంలోని గ్రామాలు, కూడళ్ల వద్ద ప్రజలు ఎంతో ఆసక్తిగా చర్చించుకుంటున్నారు. ప్రజా తీర్పు కాసేపట్లో తేలనుండటంతో ఆయా అభ్యర్థులతో పాటు వారి మద్దతుదారుల్లోనూ దడ మొదలైంది. విజయావకాశాలు ఎవరిని వరిస్తాయో వేచి చూడాల్సిందే!

షాది ముబారక్ కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ





కొలుగూరి విజయకుమార్ ఖ న్యూస్ టౌన్ రిపోర్టర్ మందమర్రి. నవంబర్ 5. మందమర్రి పట్టణంలోని మంత్రి క్యాంప్ ఆఫీస్ బి1 లో మందమర్రి మండలంలో గల 62 మంది లబ్ధిదారులకు షాదీ ముబారక్ కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ చేశారు కార్మిక గనులు ఉపాధి శాఖ మంత్రి వివేక్. జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్. మందమర్రి తాసిల్దార్ సతీష్. ప్రభుత్వ మున్సిపాలిటీ అధికారులు స్థానిక కాంగ్రెస్ పార్టీ టౌన్ మండల నాయకులు సర్పంచులు పాల్గొన్నారు ఈ సందర్భంగా మంత్రి వివేక మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం పేదల పక్షపాతి ప్రజలకు సంబంధించిన సమస్యలలో పేద సామాజిక వర్గాలకు ఎప్పుడు అండగా ఉంటామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి నాయకత్వం ప్రజా సంక్షేమ ప్రభుత్వ నడుస్తుందని తెలిపారు

తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఏ ఈ ఈ సివిల్, ట్రాన్స్‌పోర్ట్, ఆర్ అండ్ బి పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలి.

బి. చంద్రశేఖర్ కలెక్టర్. తెలుగు కే న్యూస్ నల్గొండ జిల్లా ప్రతినిధి శుక్రవారం బి చంద్రశేఖర్ జిల్లా కలెక్టర్ ఈ పరీక్షలు నిర్వహిస్తున్న నల్లగొండ జిల్లా కేంద్రంలోని ఎస్పిఆర్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పరీక్ష కేంద్రానికి వెళ్లి తనిఖీ చేశారు. రెండు రోజులపాటు నిర్వహించే ఏఈఈ సివిల్, ట్రాన్స్ పోర్ట్, ఆర్ అండ్ బి పరీక్షలకు 179 మంది అభ్యర్థులను కేటాయించగా, ఉదయం 10 నుండి 12:30 వరకు, అలాగే మధ్యాహ్నం 2 నుండి 5 గంటల వరకు నిర్వహించిన మొదటిరోజు పరీక్షకు 104 మంది అభ్యర్థులు హాజరుకాగా, 75 మంది గైర్హాజరైనట్లు అధికారులు తెలిపారు. పరీక్ష కేంద్రంలో ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూసుకోవాలని, తాగునీరు, టాయిలెట్లు, ఇతర సౌకర్యాలు ప్రతిరోజు పరిశీలించాలని కలెక్టర్ చెప్పారు. భద్రత కట్టుదిట్టంగా ఉండాలని అన్నారు. ఫ్లెయింగ్ స్క్వాడ్ మరియు సాంఘిక సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ శశికళ, పరీక్ష కేంద్రం చీఫ్ సూపరింటెండెంట్ నీలం రెడ్డి, డిపార్టుమెంటల్ అధికారి, పరిశీలకులు, నల్గొండ ఆర్డీవో వై .అశోక్ రెడ్డి, టీజీపీఎస్సీ స్పెషలాఫీసర్ సతీష్ కుమార్, తదితరులు ఉన్నారు .



ఆసిఫాబాద్ జిల్లా రెబ్బెన ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మీఖీ నూతన కమిటీ ఎన్నిక చేయడం జరిగింది-- నేటి విద్యార్థులే రేపటి విప్లవ శక్తి! "సామాజిక న్యాయమే మా లక్ష్యం!"



ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా నవంబర్ 6 తెలుగు కే న్యూస్ ప్రతినిధి గంగాధరి రాజయ్య.
"తరతరాల వివక్షను పటాపంచలు చేస్తూ.. విద్యార్థి శక్తే ప్రపంచాన్ని జయించే ఆయుధం!"
ఈరోజు కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలో రెబ్బెన ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్ (మీఖీ) నూతన కమిటీని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి మీఖీ ఆసిఫాబాద్ జిల్లా కో-ఇంచార్జి జంగాపెల్లి రాజేష్ మాదిగ గారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేయగా, ముఖ్య అతిథిగా ఆసిఫాబాద్ జిల్లా ఇంచార్జి చిప్పకుర్తి సతీష్ మాదిగ గారు విచ్చేసి కమిటీని ఎన్నుకోవడం జరిగింది .సమావేశంలో నాయకుల ముఖ్య ప్రసంగం:
మందకృష్ణ మాదిగ గారి ఆశయ సాధన: ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు శ్రీ మందకృష్ణ మాదిగ గారి నిరంతర పోరాటాలు చేస్తూ , ఆయన ఆలోచనా విధానం మరియు సాధించిన విజయాలను విద్యార్థులకు వివరించారు.పోరాట ఫలితాలు: ఫీజు రీయింబర్స్, వృద్ధులు, వికలాంగులు, వితంతువుల పింఛన్లు, ఆరోగ్యశ్రీ పథకం, ఎస్సీ/ఎస్టీ అట్రాసిటీ చట్టం అమలు వంటి ఎన్నో సంక్షేమ పథకాలు, హక్కులు కేవలం ఎమ్మార్పీఎస్ ఉద్యమ పోరాటాల ద్వారానే సాధ్యమయ్యాయని గుర్తుచేశారు.విద్యార్థులే కీలక పాత్ర: ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో విద్యార్థుల పాత్ర ఎంత కీలకమో, రాబోయే భవిష్యత్తులో కూడా విద్యార్థి లోకం చైతన్యవంతమైతే ఏ అసాధ్యాన్నైనా సాధ్యం చేయవచ్చని పిలుపునిచ్చారు. మీఖీ ఆశయాలతో ప్రపంచాన్ని జయించే శక్తి విద్యార్థులకు ఉందన్నారు.మనువాద విచక్షణపై పోరు: కుల వివక్షను రూపుమాపుతూ,, సమాజంలో అందరూ సమానులే అనే సమతా భావాన్ని పెంపొందించడమే మీఖీ ముఖ్య ఉద్దేశమని స్పష్టం చేశారు..కళాశాల అధ్యక్షులు పిట్టల హర్ష వర్ధన్ మాదిగ ప్రధాన కార్యదర్శి ఎగురపు అర్జున్ మాదిగ ఉప అధ్యక్షులు ఎగురపు రాంచరణ్ మాదిగ తదితరులు పాల్గొన్నారు

న్యాయ వ్యవస్థ స్వాతంత్ర్యాన్ని దెబ్బతీస్తున్నారు !

న్యూఢిల్లీ : ఎన్నికల కమిషన్‌ను నియంత్రించేందుకు మోడీ ప్రభుత్వం చేపడుతున్న చర్యలను సిపిఎం పొలిట్‌బ్యూరో ఒక ప్రకటనలో తీవ్రంగా ఖండించింది. సుప్రీంకోర్టు తీర్పులను వ్యతిరేకించడం ద్వారా న్యాయ వ్యవస్థకు రాజ్యాంగబద్ధంగా సంక్రమించిన స్వాతంత్ర్యాన్ని మోడీ ప్రభుత్వం దెబ్బ తీస్తున్న తీరును నిరసించింది. ప్రధాని, లోక్‌సభలో ప్రతిపక్ష నేత, భారత ప్రధాన న్యాయమూర్తిలతో కూడిన కమిటీ ప్రధాన ఎన్నికల కమిషనర్‌ను, ఇతర ఎన్నికల కమిషనర్లను నియమించాలని సుప్రీం కోర్టు రాజ్యాంగ ధర్మాసనం తన తీర్పులో పేర్కొంది. తాజాగా మోడీ ప్రభుత్వం లోక్‌సభలో ప్రవేశపెట్టిన బిల్లులో భారత ప్రధానన్యాయమూర్తి స్థానంలో ప్రధాని నియమించే కేంద్ర మంత్రిని ఉంటారని ప్రతిపాదించింది. అంటే కార్యనిర్వాహక వర్గ మెజారిటీ అభిప్రాయమే అమలౌతుంది. దీనివల్ల నిష్పాక్షికత, ఎన్నికల కమిషన్ స్వేచ్ఛా, స్వాతంత్యాలు నాశనమవుతాయి. ప్రభుత్వ ఒత్తిళ్లు, ప్రభావాలు లేకుండా స్వేచ్ఛగా, సక్రమంగా ఎన్నికలు నిర్వహించేందుకు నిష్పాక్షికతతో వ్యవహరించే ఎన్నికల కమిషన్ వుండాలని భారత రాజ్యాంగం పేర్కొంటోందని సిపిఎం గుర్తు చేసింది. ఢిల్లీ ప్రభుత్వ అధికారాలపై సుప్రీం కోర్టుకు చెందిన మరో రాజ్యాంగ ధర్మాసనం తీర్పును వ్యతిరేకించిన వెంటనే ప్రభుత్వం ఈ చర్యను తీసుకుంది. ఈ తీర్పును రద్దు చేస్తూ మొదటగా మోడీ ప్రభుత్వం ఆర్డినెన్స్‌ను జారీ చేసింది. ఆ తర్వాత పార్లమెంట్ ఆ చర్యను చట్టబద్ధం చేసింది.

మైదా పిండి ఎక్కువగా తింటున్నారా..?

ప్రస్తుత రోజుల్లో మైదాపిండి వాడకం విపరీతంగా పెరిగిపోయింది. మార్కెట్లో దొరికే చాలా రకాల ఆహార పదార్థాలలో మైదాపిండిని విపరీతంగా ఉపయోగిస్తున్నారు. బిస్కెట్లు, బ్రెడ్డు, పఫ్‌లు, రోల్స్, పిజ్జా, బర్గర్, మంచూరియా, సమోసా ఇలా ఏది చూసినా మైదాతోనే తయారు చేస్తుంటారు. గోధుమ పిండి కి బదులుగా మైదాపిండిని ఎక్కువగా ఉపయోగిస్తున్నారు.. ముఖ్యంగా హోటల్స్ రెస్టారెంట్లు ఉపయోగించే చపాతీ, పూరి లలో కూడా ఈ మైదాపిండిని ఉపయోగిస్తున్నారు. మైదాలో ఎలాంటి పోషకాలు ఉండవు. కేలరీలు ఎక్కువగా ఉంటాయి. గోధుమ పిండిలో ఫైబర్, విటమిన్లు, ఐరన్, మెగ్నీషియం, ఫాస్పరస్, మాంగనీస్, సెలీనియం వంటి పోషకాలు ఉంటాయి. రిఫైన్ చేసిన పిండిలో ఈ పోషకాలు ఉండవు, ఫైబర్ కంటెంట్ కూడా సున్నా ఉంటుంది. మైదాతో తయారు చేసిన ఆహార పదార్థాలు ఎక్కువగా తింటే అనారోగ్య సమస్యలు తప్పవు. మరి మైదా పిండి ఎక్కువగా తీసుకోవడం వల్ల కలిగే ఆరోగ్య సమస్యల గురించి ఇప్పుడు మనం తెలుసుకుందాం.. మైదాపిండి మిమ్మల్ని ఎక్కువ సేపు నిండుగా ఉంచదు. ఇది ఆకలిని ప్రేరేపిస్తుంది. వీ

దుమ్ముతో పంటలు నాశనం అవుతున్నాయంటూ

కిష్టాపూర్ రైతుల ఆందోళన!

జైపూర్ నవంబర్ 6 తెలుగు కే న్యూస్ ప్రతినిధి గంగాధరి రాజయ్య.నీళ్లుచల్లకుండా లారీల రాకపోకలు.. నేషనల్ హైవే నిర్మాణ లారీలను, ఇసుకే లారీలను అడ్డుకున్న కిష్టాపూర్ రైతులు

కిష్టాపూర్ లో నేషనల్ హైవే నిర్మాణ పనులకు వెళ్తున్న భారీ లారీల కారణంగా రహదారిపై విపరీతంగా దుమ్ము లేస్తోందని, దీంతో సమీప వ్యవసాయ పొలాల్లోని పంటలు దెబ్బతింటున్నాయని కిష్టాపూర్ రైతులు ఆందోళన వ్యక్తం చేశారు. రహదారిపై నీళ్లు చల్లకుండా లారీలను నడపడంతో ఎగిసిపడుతున్న దుమ్ము పంటలపై పేరుకుపోయి తీవ్ర నష్టం కలిగిస్తోందని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు.ఈ సమస్యపై పలుమార్లు ఇబ్బందులు ఎదుర్కొంటున్న రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తూ నేషనల్ హైవే నిర్మాణ పనులకు వెళ్తున్న లారీలను, ఉసికె లారీలను రోడ్డుపైనే అడ్డుకున్నారు. రహదారిపై నీళ్లు చల్లిన తర్వాతే లారీలను నడపాలని డిమాండ్ చేశారు. పంటలను కాపాడుకోవడానికి తప్పనిసరి పరిస్థితుల్లోనే లారీలను అడ్డుకోవాల్సి వచ్చిందని రైతులు తెలిపారు.

రోడ్డుపై ఎగిసిపడుతున్న దుమ్ము వల్ల పంటలతో పాటు ప్రజలు కూడా ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. సంబంధిత అధికారులు, నేషనల్ హైవే నిర్మాణ సంస్థ ప్రతినిధులు వెంటనే స్పందించి రహదారిపై నిరంతరం నీళ్లు చల్లేలా చర్యలు తీసుకోవాలని, రైతులకు పంట నష్టం కలగకుండా చూడాలని కోరారు.



రైతుల కష్టాలను గుర్తించి సంబంధిత అధికారులు తక్షణమే స్పందించాలని కిష్టాపూర్ రైతులు డిమాండ్ చేస్తున్నారు.రైతులు కటుకూరి వెంకటరాజు రెడ్డి, సుందిళ్ల వంశీ,సుందిళ్ల మహేష్, లంబు కిషన్ రెడ్డి, దండ ప్రశాంత్ రెడ్డి, మారుకారి లక్ష్మి, సందుపట్ల పాపిరెడ్డి, పెండ్లి మధుకర్ రెడ్డి, రైతులు పాల్గొన్నారు.

లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ



జైపూర్ నవంబర్ 6 తెలుగు కే న్యూస్ ప్రతినిధి గంగాధరి రాజయ్య.జైపూర్ మండలంలో రైతు వేదికలో మీటింగ్ ఏర్పాటు చేయడం జరిగినది మీటింగ్ జరిగిన తదినంతరం కళ్యాణ లక్ష్మి చెక్కుల లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేయడం జరిగింది. అందులో భాగంగా పెగడపల్లి గ్రామానికి చెందిన లబ్ధిదారులకు కూడా జైపూర్ వీ-హా గారి చేతుల మీదుగా పెగడపల్లి కాంగ్రెస్ పార్టీ సీనియర్ లీడర్ రామగిరి. నరేష్ రామగిరి. మల్లేష్ వార్డుమెంబర్ పత్తి. లక్ష్మి, నారాయణ చేతుల మీదుగా లబ్ధిదారులకు కళ్యాణ్ లక్ష్మి చెక్కులు పంపిణీ చేయడం జరిగినది

నూతన మూన్ ఫ్యామిలీ రెస్టారెంట్



దాబా హోటల్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై, హోటల్‌ను ప్రారంభించిన బెల్లంపల్లి నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు శ్రీ దుర్గం చిన్నయ్య గారు. ఈ సందర్భంగా హోటల్ యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలియజేసి, వ్యాపారం దినదినాభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ బత్తుల సుదర్శన్, 12వ, వార్డు కౌన్సిలర్ ధారావత్ తిరుమల వాసు, సీనియర్ నాయకులు సుందర్ రావు, కలిం, తదితరులు పాల్గొన్నారు

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేసిన సొంటి చంద్రశేఖర్ రెడ్డి



తెలుగు కె న్యూస్ ఎల్బీనగర్ నియోజకవర్గం చైతన్యపురి డివిజన్ పరిధి లోని దుర్గానగర్ నివాసి పిటి శ్రీనివాస్ కు గౌరవ ఎమ్మెల్యే సుధీరన్న సహకారంతో 60000(అరవై వేల రూపాయలు)సిఎం ఫండ్ చెక్కుఇప్పించడం జరిగింది.సీఎం రిలీఫ్ ఇప్పించినందుకు ఎమ్మెల్యే సుధీర్ రెడ్డికి అదేవిధంగా చంద్రశేఖర్ రెడ్డికి ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలిపారు

పెద్దబొంకూరును వెంటనే పెద్దపల్లి మున్సిపాలిటీలో విలీనం చేయాలి



పెద్దపల్లి : జిల్లా నవంబర్ 6 తెలుగు కే న్యూస్ ప్రతినిధి గంగాధరి రాజయ్య.పెద్దపల్లి జిల్లా పెద్దబొంకురు గ్రామాన్ని పూర్తిస్థాయిలో పెద్దపల్లి మున్సిపాలిటీలో విలీనం చేయాలని పెద్దపల్లి పార్లమెంట్ మాజీ అభ్యర్థి కట్కూరి సందీప్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గ్రామంలో కొంత భాగాన్ని మున్సిపాలిటీలో విలీనం చేసి, మిగిలిన భాగాన్ని గ్రామపంచాయతీ పరిధిలోనే కొనసాగించడం వల్ల ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామమంతా ఒకే పరిపాలనా పరిధిలో ఉండేలా చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ సందర్భంగా పెద్దబొంకురు గ్రామ ప్రజలు తమ సమస్యలను కట్కూరి సందీప్ దృష్టికి తీసుకెళ్లారు. గ్రామంలోని కొంత ప్రాంతం పెద్దపల్లి మున్సిపాలిటీ పరిధిలోకి వెళ్లగా, మిగిలిన ప్రాంతం గ్రామపంచాయతీ పరిధిలోనే ఉండటంతో అభివృద్ధి, మౌలిక వసతుల కల్పనలో అసమానతలు నెలకొంటున్నాయని గ్రామస్థులు వివరించారు. ఈ విభజన కారణంగా భూముల విలువలపై కూడా ప్రభావం పడుతోందని ఆవేదన వ్యక్తం చేశారు.మున్సిపాలిటీ పరిధిలోకి వస్తే ప్రభుత్వ నిబంధనల ప్రకారం పన్నులు చెల్లించేందుకు గ్రామ ప్రజలు సిద్ధంగా ఉన్నారని సందీప్ పేర్కొన్నారు. ప్రజల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకుని మొత్తం పెద్దబొంకురు గ్రామాన్ని పెద్దపల్లి మున్సిపాలిటీలో విలీనం చేయాలని కోరారు. గ్రామంలో నెలకొన్న సమస్యను పరిష్కరించకుండా ప్రజాప్రతినిధులు నిర్లక్ష్యం చేయడం సరికాదని అన్నారు.ఎన్నికల సమయంలో ఓట్ల కోసం గ్రామాలకు వచ్చే ప్రజాప్రతినిధులు, ఎన్నికలు ముగిసిన తర్వాత ప్రజల సమస్యలను పట్టించుకోవడం లేదని స్థానిక ఎమ్మెల్యేపై విమర్శలు చేశారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు ముందే పెద్దబొంకురు గ్రామ విలీన సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించాలి

పెద్దపల్లి జిల్లా కలెక్టర్, స్థానిక ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు, మున్సిపల్ కమిషనర్ వెంకటేష్ వెంటనే పెద్దబొంకురు గ్రామాన్ని సందర్శించి ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా పరిశీలించాలని సందీప్ కోరారు. గ్రామంలో నెలకొన్న పరిపాలనా విభజన సమస్యను పరిష్కరించి, మిగిలిన ప్రాంతాన్ని కూడా పెద్దపల్లి మున్సిపాలిటీలో విలీనం చేయాలని విజ్ఞప్తి చేశారు. గ్రామంలోని ప్రజలందరికీ అభివృద్ధి, మౌలిక సదుపాయాల కల్పనలో సమాన అవకాశాలు కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

జైపూర్ మండలంలో విస్తృతంగా పర్యటించిన కార్మిక, మైనింగ్ శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి.



జైపూర్ సెప్టెంబర్ 6 తెలుగు కే న్యూస్ ప్రతినిధి గంగాధర్ రాజయ్య.జైపూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నూతనంగా నిర్మించిన ఆధునిక బాక్స్ క్రికెట్ కోర్టును ప్రారంభించిన మంత్రి వివేక్.పాఠశాల విద్యార్థుల కోసం ఆధునాతన ఆస్ట్రో టర్ఫ్ (ూర్తీశీబతీట) మైదానం, ఉచిత క్రికెట్ కిట్లను మంజూరు చేసిన మంత్రి.

జైపూర్‌లోని మండల కేంద్రంలోని రైతు వేదికలో కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేసిన మంత్రి వివేక్ వెంకటస్వామి గారు...చదువుతో పాటు ఆటల్లోనూ విద్యార్థులు రాణించాలని, గ్రామీణ ప్రతిభను వెలికితీయడమే ప్రభుత్వ లక్ష్యమని వెల్లడి.నియోజకవర్గంలో మౌలిక వసతుల కల్పన, కార్మికులు, పేద విద్యార్థుల సమగ్ర వికాసానికి ప్రత్యేక కార్యాచరణ అమలు చేస్తున్నట్లు స్పష్టీకరణ.

వివేక్ సార్ కామెంట్స్ రాష్ట్ర ప్రభుత్వం క్రీడా కారులకు ప్రోత్సాహం అందిస్తుంది.పాఠశాల విద్యార్థులు కోరినట్లు ఒక క్రికెట్ మరియు ఒక ఆస్ట్రో టాఫ్ మంజూరు చేయడం జరిగింది.

విద్యార్థులు బాగా ఆడి మంచి స్థానాలు పొందాలినేను చిన్న తనంలో క్రికెట్ ఆడేవాడిని. ఓపెనింగ్ బ్యాట్స్ మెన్ గా బారి స్కోర్ నాదే ఉండేదినేను క్రీడాకారుడిగా ఉన్నందున మెడికల్ కాలేజీలో ఉన్నప్పుడు నాకు ప్రత్యేక గుర్తింపు ఉండేదిమన ఎంపీ వంశీ కృష్ణ అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో స్కూల్ బ్యాగ్స్ అందించే కార్యక్రమం తీసుకున్నారువచ్చే వారం ఇక్కడ మన పాఠశాలలో స్కూల్ బ్యాగ్స్ పంపిణీ చేసుకోవడం జరుగుతుంది విద్యార్థులు అందరూ క్రమశిక్షణతో ఉండి తమ తల్లిదండ్రులను, అధ్యాపకులను గౌరవించాలి.

వెంకటాపూర్ గ్రామ ప్రజలకు స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ



తెలుగు ఖ24 న్యూస్ -- ప్రతినిధి, కాసిపేటకాసిపేట మండల కేంద్రంలోని వెంకటాపూర్ గ్రామపంచాయతీ పరిధిలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, పౌరసరఫరాల శాఖ ఆధ్వర్యంలో గ్రామ ప్రజలకు స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ పెంద్రం శంకర్, ఉపసర్పంచ్ ప్రసన్న, పంచాయతీ కార్యదర్శి సునీత, కారోబార్ శంకర్‌తో పాటు వార్డు సభ్యులు గ్రామ ప్రజలకు స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేశారు.

ప్రభుత్వం అందిస్తున్న స్మార్ట్ రేషన్ కార్డులను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా వారు సూచించారు

నిజమైన అర్హులకు న్యాయం చెయ్యాలి

ఈ రోజు కాసిపేట మండల తహసిల్దార్ గార్కి వినతి పత్రం

కళ్యాణి ఖని ఓపెన్ కాస్ట్ లో నష్టపరిహారం పేరుతొ లబ్ది పొందడం కోసం కొంత మంది కాటపేట శివారు సర్వే నంబర్ 146,147 లో ఇతర ప్రాంతంలో ఉన్న భూముల పట్టాలు మరియు నకిలి పట్టాలు తెచ్చి ఖఖ రాజ లో ఓపెన్ కాస్ట్ లో తమ భూములు పోయినట్టు చూపించి భారీగా నష్ట పరిహారం పొందిమళ్ళీ అదే భూములను సాగు చేసుకోవడం జరుగుతుంది. దీనివలన నిజమైన అర్హులకు అన్యాయం జరిగి నష్టపరిహారం రాకుండా పోయింది. భూములు లేకుండా చేశారు.ప్రభుత్వాన్ని, అధికారులను తప్పుదోవ్వా పట్టించి అర్హులకు నష్టం చేసి ప్రభుత్వ ధనాన్ని లూటి చేసినవారి మీద తగిన చర్యలు తీసుకోవాలని, అసలైన బాధితులకు న్యాయం చెయ్యాలని తహసిల్దార్ గార్కి వినతి పత్రం ఇవ్వడం జరిగినది... ఈ కార్యక్రమంలో ఎజూఅ(ఖఎ) జిల్లా కార్యదర్శి సంకే రవి,యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కనుకుల రాకేష్,మాజీ ఎంపీటీసీ బూట్ల వెంకటలక్ష్మి,ఇస్లావత్ రాజేశం తదితరులు పాల్గొన్నారు

తాండూర్ ను కరువు మండలం గా ప్రకటించాలి, రామడుగు లక్ష్మణ్ సిపిఐ జిల్లా కార్యదర్శి,



మంచిర్యాల జిల్లా నవంబర్ 6 తెలుగు కే న్యూస్ ప్రతినిధి గంగాధరి రాజయ్య. మంచిర్యాల జిల్లా తాండూర్ మండల కేంద్రంలోని భగత్ సింగ్ భవన్ లో సిపిఐ తాండూర్ మండల కౌన్సిల్ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు, ఈ సమావేశానికి మండల కార్యదర్శి కొండు బానేష్ అధ్యక్షతన జరిగినది, ముఖ్య అతిథులుగా సిపిఐ జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్, సిపిఐ బెల్లంపల్లి నియోజకవర్గ కార్యదర్శి దాగం మల్లేష్ పాల్గొని మాట్లాడుతూ, ఎల్ ని నో ప్రభావం పేరుతో నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి, రైతులకు సాగునీరు అందించేందుకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలి, నవంబర్ 10న కలెక్టరేట్ ఎదుట ధర్నాను విజయవంతం చేయండి, ఎల్ ని నో ప్రభావం ఉంటుందని, ఏసంగి పంటలు వేయవద్దని ప్రభుత్వం రైతులకు సూచించడం సరైన విధానం కాదని వారు అన్నారు, రైతులకు సాగునీరు అందించే ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయకుండా పంటలు వేయవద్దని చెప్పడం ద్వారా ప్రభుత్వం రైతులను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తుందని విమర్శించారు, తుమ్మిడి హెట్టి ప్రాజెక్టు ద్వారా ఎల్లంపల్లి కి సాగునీరు తీసుకువచ్చి మంచిర్యాల జిల్లాకు 20 టీఎంసీల నీటిని కేటాయించి ఉంటే రైతులకు ఈ పరిస్థితి వచ్చేది కాదన్నారు,

సాగునీరు వనరులను అభివృద్ధి చేసి, ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా నీటిని అందించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు, ఆ బాధ్యతను విస్మరించి ఏ సంగి పంటలు వేయవద్దని చెప్పడం సిగ్గుచేటని ఆగ్రహం వ్యక్తం చేశారు, తాండూర్ మండలంను కరువు మండలం గా ప్రకటించి రైతుల ప్రయోజనాలను, రైతుల పొలాల్లో పంటలు కోతకు వచ్చే వరకు, సాగునీరు అందించాలని ప్రభుత్వాన్ని కోరారు, రైతుల సాగునీటి సమస్యల పరిష్కారం కోసం నవంబర్ 10వ తేదీన మంచిర్యాల జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ఎదుట నిర్వహించనున్న ధర్నాలు రైతులు, రైతు సంఘాల నాయకులు, సిపిఐ శ్రేణులు పెద్ద సంఖ్యలు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు, ఈ సమావేశంలో పాల్గొన్న సిపిఐ నాయకులు, నరాల ప్రహ్లాద్ సిపిఐ తాండూర్ మండలం సహాయ కార్యదర్శి, పట్టి శంకర్ సిపిఐ తాండూర్ మండల కోశాధికారి, కొడిపాక భాస్కర్ సిపిఐ అచలాపూర్ గ్రామ కార్యదర్శి, దాసరి లక్ష్మి సిపిఐ తంగళ్ళపల్లి గ్రామ కార్యదర్శి, కొండు సాయికుమార్ సిపిఐ చద్రపల్లి గ్రామ కార్యదర్శి, ఎలిగేటి భీమేష్ సిపిఐ బోయపల్లి గ్రామ కార్యదర్శి, కామెర దుర్గయ్య సిపిఐ కిష్టంపేట గ్రామ కార్యదర్శి, సముద్రాల ఆనంద్ సిపిఐ మండల కార్యవర్గ సభ్యులు, గాజుల దేవయ్య, ముత్తినేని శంకర్, ఉట్నూరి లచ్చయ్య, గోగర్ల అంజి బాబు, కంబాల రాజు, నరేష్, బలగం లావణ్య, రాదండి నాగలక్ష్మి, సూరం సాయిరాణి, గజ్జెల్లి మొండయ్య, ఎడ్ల బాపు, బొంతల భూమయ్య, చికినం తిరుపతి, తదితరులు పాల్గొన్నారు,

సిద్ధవటం, తెలుగు కే న్యూస్ నవంబర్ 6దోమల నివారణ కొరకు శుభ్రత, పరిశుభ్రత పాటించి దోమలు, కుట్టకుండా జాగ్రత్త తీసుకోవాలని అవగాహన కార్యక్రమం నిర్వహించామని మలేరియా సబ్ యూనిట్ అధికారి ఇండ్ల సుబ్బరాయుడు తెలిపారు మండలంలోని, వంతాటిపల్లి గ్రామంలో శుక్రవారం, ఫ్రైడే, డ్రై డే సందర్భంగా దోమలు కుట్టకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరిసరాలు శుభ్రంగా పెట్టుకుంటే ఆరోగ్యవంతులుగా ఉంటారని వారానికి ఒకసారి గృహాలలో ఉన్న నీటి తొట్లల్లో నీటిని తొలగించి కొత్తనీరు నింపాలని సూచించారు పూల మొక్కలు, పాత టైర్లు, కూలర్లు, కొబ్బరి బోండాలు, ప్లాస్టిక్ గ్లాసులు లో నీరు, నిల్వ ఉంటే లార్వా ఉత్పత్తి చెందుతుందన్నారు, జలుబు, దగ్గు, తలనొప్పి విరోచనాలు ఉన్న పేషెంట్లు సమీప ప్రభుత్వ వైద్యశాల కెళ్ళి వైద్యుని సలహాలు సూచనలు తీసుకోవాలని సూచించామన్నారు, రాత్రి వేళలో దోమలు కుట్టకుండా ప్రతి ఒక్కరు దోమతెరలను తప్పనిసరిగా వాడాలని, తెలిపామన్నారు ఈ కార్యక్రమంలో మలేరియా సబ్ యూనిట్ అధికారి ఇండ్ల సుబ్బరాయుడు కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ లక్ష్మీనరసమ్మ, హెల్త్ సూపర్‌వైజర్ మౌలాలి,, ఎం.ఎల్ హెచ్ పి, సంధ్య ఆరోగ్య కార్యకర్త, ఆదిలక్ష్మమ్మ, ఆరోగ్య కార్యకర్తలు పాల్గొన్నారు

ఫ్రైడే, డ్రైడే, తప్పనిసరి మలేరియా సబ్ యూనిట్ అధికారి ఇండ్ల సుబ్బరాయుడు



కంపు బాబోయ్.. కంపు! డ్రైనేజీ కాలువల్లో నిలిచిన మురుగునీరు.. దుర్వాసనతో ప్రజల అవస్థలు



సిద్ధవటం తెలుగు న్యూస్ , నవంబర్ 6 సిద్ధవటం మండలం వెలుగుపల్లి గ్రామంలో డ్రైనేజీ కాలువల్లో మురుగునీరు నిలిచిపోవడంతో దుర్వాసన వెదజల్లుతోంది. కంపు భరించలేక గ్రామ ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కాలువలను పంచాయతీ అధికారులు శుభ్రం చేయకపోవడంతో దోమల బెడద పెరిగి, వ్యాధులు ప్రబలే ప్రమాదం ఉందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం మురుసు తుఫాన్ ప్రభావంతో వాతావరణం ముసురుగా ఉండటంతో పాటు దోమలు విపరీతంగా పెరిగాయని ప్రజలు చెబుతున్నారు. డ్రైనేజీ కాలువల్లో మురుగునీరు నిల్వ ఉండటంతో దోమల లార్వా ఉత్పత్తి అయ్యే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే దుర్వాసనతో ఇబ్బందులు పడుతున్నామని, అధికారులు పట్టించుకోకపోవడం బాధాకరమని గ్రామస్తులు వాపోతున్నారు.

పారిశుద్ధ్యంపై పట్టేదీ?

గ్రామంలో డ్రైనేజీ కాలువలను శుభ్రం చేయాల్సిన పంచాయతీ అధికారులు నిర్లక్ష్యం చేస్తున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. మురుగునీరు నిల్వ ఉండకుండా కాలువలను శుభ్రం చేసి, దోమల నివారణకు చర్యలు చేపట్టాలని కోరుతున్నారు. వ్యాధులు ప్రబలిన తర్వాత స్పందించకుండా, ముందుగానే పారిశుద్ధ్య చర్యలు చేపట్టి ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాలని గ్రామస్తులు విజ్ఞప్తి చేస్తున్నారు.

కమిషన్ చైర్మన్ ఎరుకల వారికి ఇవ్వాలి.



కమిషన్ ఏర్పాటు చేసినందుకు తెలంగాణ ప్రభుత్వానికి అభినందనలు. మరియు తక్షణమే ఏకలవ్య కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి ఏర్పాటు చైర్మన్ ని ప్రకటించకుంటే సీఎం రేవంత్ రెడ్డి ఇల్లు ముట్టడిస్తాము.. కండెల వెంకటేశ్వర్లు కోనేటి నరసింహ. వనం గంగయ్య డిమాండ్ హైదరాబాదు ఎల్బీనగర్ నియోజకవర్గం ముస్సురాబాదు ఏకలవ్య నగరం ఈరోజు ముఖ్య సమావేశం జరిగినది ఈ సమావేశం అనంతరం విలేకరుల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. జాతీయ కుల వృత్తుల దారుల జాతీయ అధ్యక్షుడు కండెల వెంకటేశ్వర్లు గారు. తెలంగాణ ఆదివాసి ఎరుకల సంఘం రాష్ట్ర కమిటీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కోనేటి నరసింహ విలేకరులతో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో నిన్న జరిగిన రాష్ట్ర మంత్రివర్గ సమావేశంలో ఎస్టీ కమిషన్ ప్రత్యేకంగా ఏర్పాటు చేస్తామని తీర్మానం చేసినందుకు తెలంగాణ ఆదివాసి గిరిజన ఎరుకల సంఘాలు రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు ఏనుగుల రేవంత్ రెడ్డి గారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది అట్లాగనే చేవెళ్ల డిక్లరేషన్ ప్రకారం ఏకలవ్య కార్పొరేషన్ ఏర్పాటు చేసి తక్షణమే చైర్మన్ ప్రకటించాలని సీఎం రేవంత్ రెడ్డి గారిని డిమాండ్ చేయడం జరిగింది . ఏకలవ్య కార్పొరేషన్ ఏర్పాటు చేయకుంటే తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘాలు కలిపి రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి గారు ఇల్లు ముట్టడిస్తామని చెప్పి హెచ్చరించడం జరిగిందిభారత ఇరుకుల కులవృత్తుల సంఘం జాతీయ అధ్యక్షులు కండెల వెంకటేశ్వర్లు సెక్రటరీ వనం గంగయ్య తెలంగాణ ఆదివాసి ఎరుకల సంఘం ఎల్బీనగర్ అధ్యక్షులు ఉంద్రాతి రవి యూత్ అధ్యక్షులు దాసరి గంగాధర్ జగన్నాథం శ్రీను శ్రీరామ్ మారయ్య జగన్నాథం సమ్మయ్య కుంభ వారన్న మహిళా సంఘం నాయకులను పాల్గొన్నారు